కాంగ్రెస్ వస్తే మళ్లీ కష్టాలే

- ఆ పార్టీ నాయకుల మాటలకు మోసపోవద్దు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 29: కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి ఓటు వేస్తే తెలంగాణ మళ్లీ కష్టాలు మొదలవుతాయని, ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తోందన్నారు. అధికారంలోకి వస్తే మేం కూడా ఉచిత కరెంటు ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కరెంటు ఎందుకివ్వడం లేదని ఆయ న ప్రశ్నించారు. వ్యవసాయానికి ఐదు గంటలు సరిపోతుందని రేవంత్ రెడ్డి మాట్లాడారని, మరి కర్ణాట కలో రైతుల పంటలు ఎండిపోతే ధర్నాలు, రాస్తారోకోలు ఎందుకు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి కష్టాలు కొని తెచ్చుకోవద్దని తెలంగాణలో కర్ణాటక రైతులు ఎందుకు ప్రచారం చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. దేశంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. నియోజవర్గంలో కడియం గెలిస్తే మళ్లీ లింగంపల్లిలో రిజర్వాయర్ నిర్మాణం చేపడతారని కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణం జరగదని చిల్పూర్ మండల ప్రజలకు హామీ ఇస్తున్నానని కడియం పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు రుణ మాఫీ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. రైతులు రుణాలు తీసుకున్న ఖాతాలకు బదులు కొత్తవి ఇవ్వడం వల్ల రుణమాఫీ పాత ఖాతాల్లో పడుతున్నాయని పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి ఈ సమస్యను పరిష్కరించాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్, కలెక్టర్ దృష్టికి తీసుకుపోయానని, త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. శనివారం బీఆర్ ఎస్ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అక్కనపల్లి బాలరాజు, సానాది రాజు ఆధ్వర్యంలో తాటికొండ గ్రామానికి చెందిన 45 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ నుంచి కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్ఎ స్‌లో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సమావేశంలో బీఆర్ ఎస్ జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేశ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, పోగుల సారంగపాణి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎడ్ల వెంకట స్వామి, ఎంపీటీసీ గున్న నర్సింహులు, రైతుబంధు సమితి సభ్యుడు రాపోలు మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ కోతి రేణుకారాములు, అనితా సుధాకర్ బాబు, పార్టీ మండల మాజీ అధ్యక్షులు అక్కనపల్లి బాలరాజు, గట్టు రమేశ్, గ్రామశాఖ అధ్యక్షులు మునిగల రాజు, పొన్న శ్రీనివాస్, కందుల గట్టయ్య, జోగు కుమార స్వామి, అంబటి కిషన్ రాజు, జీడి రమేశ్, జాకోబు, గట్టు చేరాలు, మాచర్ల కుమార స్వామి, మారపల్లి ప్రసాద్, గుండె మల్లేశ్, ఐలోని సుధాకర్, కడియం యువసేన సభ్యులు ఇల్లందుల విజయ్, హఫీజ్, వెంకటేశ్ నాయక్, యాట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శివునిపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

మీకు సేవ చేసే అవకాశం కల్పించండి : కడియం

అనేక మంత్రి పదవులు చేపట్టి, ఉమ్మడి రాష్ట్రంలో నాకంటూ గుర్తింపు తీసుకొచ్చిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే నాలక్ష్యం.. ఈ ఎన్నికల్లో మీరు మరోసారి నాకు సేవ చేసే అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కోరారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో శివునిపల్లి ఎంపీటీసీ బూర్ల లతాశంకర్ ఆధ్యక్షతన శివునిపల్లి బొడ్రాయి నుంచి ప్రచార రథంపై ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ మీరు ఇచ్చిన అవకాశంతో ఈ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, మీకు ఏనాడు తలవంపులు వచ్చేలా నడుచుకోలేదన్నారు. నిజాయితీతో పని చేసి మీరు మెచ్చేలా పనిచేశానని కడియం శ్రీహరి అన్నారు. మరోసారి అవకాశం ఇస్తే సీఎం కేసీఆర్ సహకారంతో దళితబంధు, గృహలక్ష్మి, బీసీ, మైనార్టీబంధు పథకాలను అర్హులైన వారికి అందిస్తానని, నిత్యం మీకు అందుబాటులో ఉంటూ మీ కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, ఎంపీటీసీ గుర్రం రాజు, సీనియర్ నాయకుడు పార్కి కృష్ణారావు, మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతికుమార్, సొసైటీ డైరెక్టర్ తోట సత్యం, కడియం యువసేన గ్రామ అధ్యక్షుడు బూర్ల రాజు, మాతృ సర్పంచ్ కొంతం శ్రీనివాస్, నాయకులు వంగ శ్రీనివాస్, ఏసుబాబు, గ్రామ అధ్యక్షుడు బైరి బాలరాజు, మార్కెట్ డైరెక్టర్ చిగురు సరిత, గుర్రం శ్రీను, ఆరెళ్ళి అశోక్, దశరథం పాల్గొన్నారు.

సమాశంలో మాట్లాడుతున్న బీఎన్ రమేశ్‌కుమార్ మాదిగ

కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 29 : అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే కడియం శ్రీహరిని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపిస్తామని, ఇందు కోసం మాదిగ రాజకీయ పోరాట సమితి, మహాజన పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రతి ఇల్లు తిరిగి ప్రచారం చేస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎన్ రమేశ్ కుమార్ మాదిగ అన్నారు. ఆదివారం నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గాదెపాక నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీతి, నిజాయితితో పనిచేసే కడియం శ్రీహరి కి టికెట్ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రాష్ట్ర మంత్రిగా అనేక శాఖలు నిర్వహించిన శ్రీహరి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను సీఎం కేసీఆర్‌కు వివరించి అసెంబ్లీలో వర్గీకరణకు తీర్మానం చేయించిన గొప్ప వ్యక్తి కడియం శ్రీహరి అని పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయానికి సీఎం కేసీఆర్ అంబేద్కర్ పేరు పెట్టారని తెలిపారు. ఢిల్లీలో నూతనంగా నిర్మించిన పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలంటూ దళిత సంఘాలు కోరినా ప్రధానమంత్రి పట్టించుకోలేదన్నారు. దేశంలో ఏ పార్టీ ప్రకటించని మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ ప్రకటించారని, ఇంత మంచి ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చేందుకు ప్రతి గడపకూ ప్రచారం నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్కల వెంకటస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికాయల చిరంజీవి, ప్రచార కార్యదర్శి సంపత్ , ఉపాధ్యక్షులు గద్దల కుమార్, నాయకులు చెరుపల్లి కృష్ణ, ఎల్లయ్య పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా ఐలేని ఆగిరెడ్డి

లింగాలఘనపురం, అక్టోబర్ 29 : రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా ఐలేని ఆగిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఐలేని ఆగిరెడ్డి అధ్యక్షుడిగా, గౌరవాధ్యక్షులుగా చల్లా నర్సిరెడ్డి, నర్ర సుదర్శన్‌రెడ్డి, గౌరవ సలహాదారులుగా మార్పు శ్రీనివాస్‌రెడ్డి, జనగామ వృకోధర్‌రెడ్డి, మంద శ్రీధర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పోరెడ్డి ఎలేందర్‌రెడ్డి, బీరం లక్ష్మారెడ్డి, బిల్లా మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాయిని సురేందర్‌రెడ్డి, కోశాధికారిగా వేమల్ల కృష్ణారెడ్డి, మరో పది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

జీడి రమేశ్‌కు సాహిత్య సేవా పురస్కారం

చిల్పూరు, అక్టోబర్ 29 : మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన జీడి రమేశ్ విశిష్టమైన సాహిత్య సేవా పురస్కారం అందుకున్నారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధారెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

జనగామలో పురస్కారం స్వీకరిస్తున్న జీడి రమేశ్

పూలే జాతీయ అవార్డు అందుకున్న పరశురామ్

జనగామ చౌరస్తా, అక్టోబర్ 29 : కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు, కళా వేదిక అభివృద్ధి సేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ జేరిపోతుల పరశురామ్ ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డును అందుకున్నారు. ప్రకృతి కవి జయరాజ్, బహుజన సాహిత్య అకాడమీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా స్వీకరించారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, బాలల హక్కులు, ఇతర సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న పరశురామ్ సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారని ఆయన పేర్కొన్నారు. పూలే జాతీయ అవార్డును స్వీకరించిన పరశురామ్‌ను పుర ప్రముఖులు, బంధు మిత్రులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పురస్కారాలు పొందాలని కోరారు.

అవార్డు స్వీకరిస్తున్న డాక్టర్ జేరిపోతుల పరశురామ్

రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌రావు

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ శ్రీనివాస్ రావు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 29 : పోలీసు అమర వీరుల త్యాగాలు మరవలేనివని, వారి ఆశయాలతో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని ఏసీపీ శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా స్థానిక మా గార్డెన్‌లో నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సై రాజమౌళి రక్తదానం చేశారు. ఈ శిబిరంలో సుమారు వంద యూనిట్ల రక్తం సేకరించినట్లు ఏసీపీ తెలిపారు. ప్రజల ప్రాణాలే లక్ష్యంగా పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా శాంతి భద్రతలను పరిరక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్, రఘునాథపల్లి సీఐలు సట్ల రాజు, శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు నాగరాజు, హరికృష్ణ, ప్రవీన్, రఘుపతి, వినయ్, లయన్ క్లబ్ సభ్యుడు ఉపేందర్ పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన 20 మంది యువకులు స్థానిక ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్‌లో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు శ్రీకాంత్, రమేశ్, రాజు, రవి, ప్రవీన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు సర్టిఫికెట్లు ఇస్తున్న లింగాలఘనపురం ఎస్సై ప్రవీణ్‌కుమార్

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : స్టేషన్‌ఘన్‌పూర్‌లో పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన రక్త దాన శిబిరంలో లింగాలఘనపురం ఎస్సై బోగం ప్రవీణ్‌కుమార్‌తోపాటు నెల్లుట్లకు చెందిన యువకులు పాల్గొని రక్త దానం చేశారు. రక్త దానం చేసిన వారికి ఎస్సై సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కొత్త కొండ గంగాధర్, దామెర ప్రభాకర్, బెల్లంకొండ ప్రణయ్, దామెర నాగరాజు, ఓరుగంటి రాజు, ధీరజ్, భాను తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి శ్రీధర్‌రావు పరామర్శ

చిల్పూరు, అక్టోబర్ 29 : మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బెల్లి యాదయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, దేవస్థాన డైరెక్టర్ కుంచాల సంపత్‌రాజ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పేరాల సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ బొట్టు చేరాలు, నాయకులు జీడి ఆనందం, కుంచాల వెంకన్న, జీడి సంపత్, చొక్కయ్య, శేరి లింగయ్య, చంద్రమౌళి, దార అశోక్ పాల్, దార అనిల్‌పాల్, యాదగిరి, చేరాలు, కృష్ణ, నాగరాజు, మనోజ్ పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులర్పిస్తున్న పొట్లపల్లి శ్రీధర్‌రావు, నాయకులు